రాగం : గంబీర నాట    రచన : అన్నమయ్య

తాళం :    సంగీతం :

గానం :

# 166. తిరో తిరో

ప॥ తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి

తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి ఈ

తరలమైన నీ తారహార మదురే

తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి ఈ

తరలమైన నీ తారహార మదురే

తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి

తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి

చ॥1 ధిమి ధిమ్కి తొంగ తొంగ దిద్ధిమిక్కి ఆరే

మమారే పాత్రరావు మజ్జా మజ్జా

ధిమి ధిమ్కి తొంగ తొంగ దిద్ధిమిక్కి ఆరే

మమారే పాత్రరావు మజ్జా మజ్జా

కమలనాభుని తమకపుటింతి నీకు

అమరె తీరుపు ఇదె అవధరించగదో

కమలనాభుని తమకపుటింతి నీకు

అమరె తీరుపు ఇదె అవధరించగదో

తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి ఈ

తరలమైన నీ తారహార మధురే

తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి

తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి

చ॥2 ఝుక జక్కు జంఝుం ఝుణకిణాని

ప్రకటపు మురువొప్పె భళా భళా

ఝుక జక్కు జంఝుం ఝుణకిణాని

ప్రకటపు మురువొప్పె భళా భళా

సకల పతికి సరసపు కొమ్మ నీ

మొకసిరి మెరసె చిమ్ముల మురిపెముల

సకల పతికి సరసపు కొమ్మ నీ

మొకసిరి మెరసె చిమ్ముల మురిపెముల

తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి ఈ

తరలమైన నీ తారహార మధురే

తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి

చ॥3 మాయిమాయి అలమేలు మంగానాచ్చారి మతి

బాయని వేంకటపతి పట్టపురాణి

మాయిమాయి అలమేలు మంగానాచ్చారి మతి

బాయని వేంకటపతి పట్టపురాణి

మ్రోయ చిరుగజ్జెల నీ మ్రోతలానే నీ

సోయగమైన నీ సొలపు చూపమరే

మ్రోయ చిరుగజ్జెల నీ మ్రోతలానే నీ

సోయగమైన నీ సొలపు చూపమరే

తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి ఈ

తరలమైన నీ తారహార మధురే

తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి

తిత్తి తిత్తి, తిత్తి తిత్తి